# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 03.06.2025 | 24 క్యారెట్లు 91,215.00 | కిలో వెండి 1,07,787.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:214

www.vishalabharati.com




## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా అజెండా

### ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ

- రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం
- 2047 నాటికి తెలంగాణ గొప్ప అభివృద్ధి
- తెలంగాణకే ప్రత్యేకమైన ఉత్పత్తులను ప్రపంచానికి చూపించాం
- సన్నబియ్యం సాగు పెరిగింది
- తెలంగాణ పోలీసులు నంబర్ వన్
- 9 మందికి రూ.కోటి పురస్కారం
- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

"ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను గొప్ప అభివృద్ధి పథంలో నడిపించాల్సి ఉందన్నారు. తెలంగాణకే ప్రత్యేకమైన ఉత్పత్తులను ప్రపంచానికి చూపించామని తెలిపారు. పెట్టుబడులు, పర్యాటకానికి తెలంగాణలో ఉన్న అనుకూలతలను ప్రపంచానికి చూపించామని వివరించారు. సికింద్రాబాద్ పరేడ్గ్రౌండ్లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గెలుపొందాక బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా అజెండా అనీ, పదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామని తెలిపారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలు మహిళలు అని పేర్కొన్నారు. మహిళా సంఘాల బస్సులను ఆర్టీసీకి అద్దెకు తీసుకుని వాళ్లకు ఆదాయం కల్పిస్తున్నామని వివరించారు. మహిళా సంఘాలకు క్యూఆర్ కోడ్తో కూడిన కార్డులు ఇవ్వాలని భావిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. క్యూఆర్ కోడ్ కార్డు ఉన్న మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించే పథకాన్ని తీసుకువస్తామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రైతులకు రూ.2 లక్షలలోపు రుణాలు మాఫీ చేశామని సంతోషించారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో రూ.26 వేల కోట్లు వేశామని, సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తున్నామని ఆనందించారు. బోనస్ పంపిణీ వల్ల రాష్ట్రంలో సన్నవడ్ల సాగు గణనీయంగా పెరిగిందని, ఇవాళ రాష్ట్రంలో 2.75 లక్షల టన్నుల సన్న ధాన్యం వస్తోందని సీఎం రేవంత్ సంతోషం వ్యక్తం చేశారు. 'రైతులకు వివాదాలు లేని భూములు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం. భూమి వివాదాలు లేకుండా చేసేందుకే భూభారతి తీసుకువస్తున్నాం. ఉద్యోగ నియామకాల్లో తెలంగాణ దేశంలోనే

..మిగతా 2 లో





## మిస్ వరల్డ్ పోటీ విజేతలకు రాజ్‌భవన్‌లో తేనీటి విందు

- అనుభావాలను పంచుకున్న అందాల భామలు
- తేనీటి విందుకు హాజరైన మిస్ వరల్డ్ ఓపల్ సుచాత
- రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో తేనీటి విందు
- హాజరైన సీఎస్, డీజీపీ, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా మిస్ వరల్డ్ పోటీ విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం రాజ్ భవన్‌లో తేనీటి విందు కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి, మిస్ వరల్డ్ 2025 ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ, మొదటి రన్నరప్ హాసెట్ డెరెజే (ఇథియోపియా), రెండో రన్నరప్ మయా క్లైడా

..మిగతా 2 లో

## అంతర్జాతీయ వైమానిక రంగంలో భారత్ కీలకపాత్ర

- వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతవిమానయాన రంగం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

2 లో





## ఈనెల 11న కాళేశ్వరం కమిషన్ ముందు హాజరవుతా

- కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరుపుతున్న పీసీఘోష్ కమిషన్ ప్రకటన
- ప్రభుత్వ పెద్దలను విచారించనున్న కమిషన్
- కేసీఆర్ ,హరీష్ రావు, ఈటెల వాగ్మూలాలను పీసీ ఘోష్ కమిషన్ రికార్డ్
- బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ హాజరు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాళేశ్వరం విచారణ కమిషన్ ముందు బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కావాల్సిన తేదీ మారింది. గతంలో ఆయన ఈ నెల 5న

..మిగతా 2 లో

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలేవి

- మూడు సంవత్సరాల బకాయిలు పెండింగ్
- ఫీజుల కోసం కాలేజీల పోరు
- కోర్టును ఆశ్రయించాలని ఆలోచన
- హైకోర్టులో ఓ ఇంజినీరింగ్ కళాశాల పిటిషన్
- బకాయిలు చెల్లించాలని ధర్మాసనం మధ్యంతర తీర్పు
- నెలనెలా శాలరీ చెల్లించేందుకు ఇబ్బంది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ఇంజినీరింగ్ కాలేజీలు కోర్టు బాట పడుతున్నాయి. ఓ ప్రముఖ కాలేజీ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ యాజమాన్యానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో మరికొన్ని కాలేజీలు అదే దారిలో నడిచేందుకు సిద్ధం అవుతున్నాయి. సుమారు మూడు

..మిగతా 2 లో

## మూడేళ్లలో అధికారంలోకి వస్తాం

### పొజిషన్‌లో ఉన్నా.. అపోజిషన్‌లో ఉన్నా.. మాకు తెలంగాణనే ఫస్ట్

- ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుంది
- పదేళ్ల ప్రయాణంలో తెలంగాణ ఎన్నారైలు పోషించిన పాత్ర అద్వితీయం
- ప్రజల పోరాటాలతోనే చరిత్ర సృష్టించబడింది
- ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్
- ఆత్మగౌరవం ఆకాశమే హద్దుగా ఉప్పొంగింది
- పదేళ్ల అధికారాన్ని బాధ్యతల భావించాం
- ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు
- బీఆర్ఎస్ రజతోత్సవాలు ఘనంగా నిర్వహణ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

..మిగతా 2 లో





## రోల్ మోడల్ గా తెలంగాణా రాష్ట్రం

- అమర వీరుల స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి
- 25,35,964 లక్షల మందికి 20,617 కోట్ల రుణమాఫీ
- ధాన్యం దిగుబడిలో తెలంగాణా అగ్రగామి
- నీటిపారుదల రంగానికి పెద్దపీట
- భూభారతి చట్టంతో భూరికార్డుల ఆధునీకణ
- సన్న బియ్యం పథకం చరిత్రాత్మక ఘట్టం
- మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** తెలంగాణా రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అమరవీరుల త్యాగాల స్పూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో

..మిగతా 2 లో

## భూ సమస్యలు పరిష్కరిస్తాం

- ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తాం
- భూభారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారం
- ఈనెల 20 వరకు అధికారులే ప్రజల వద్దకు వస్తారు
- శిక్షణ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే
- రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు జారీ
- రాజీవ్ యువ వికాసానికి మరికొంత సమయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
03.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# మిస్ వరల్డ్ పోటీ విజేతలకు రాజ్‌భవన్‌లో తేనీటి విందు

తరువాయి భాగం

(పోలండ్), మూడో రన్నరప్ ఆరేలి జోచిమ్ (మార్టినిక్) సీఎస్, డీజీపీ, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, నిర్మాత దిల్ రాజు దంపతులు సహా పలువురు హాజరైయ్యారు. అంతకు ముందు ఆదివాసీలతో కలిసి సుందరీమణు నృత్యం చేశారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను అందాల భామలు మర్యాదపూర్వకంగా కలిశారు. అందాల భామలు తమ తమ అనుభావాలను పంచుకున్నారు.

జయజయహే తెలంగాణ గీతం : తేనేటి విందు ప్రారంభానికి ముందు జాతీయగీతాలపనలో ప్రముఖులంతా పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణను అందరూ ముక్తకంఠంతో ఆలపించారు. దీంతో రాజ్ భవన్ ఆవరణం అంతా పండుగను తలపించింది.

మిస్ వరల్డ్ పోటీ విజేతలకు రాజ్ భవన్‌లో తేనీటి విందు హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు

విందులో లీఫ్ ప్లేట్స్ : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ, తెలంగాణ అందరం ఒకటే అని సూచిస్తుందని, ఇన్విరాన్మెంట్ అనేది గ్లోబల్ అని అందుకే తేనీటి విందులో లీఫ్ ప్లేట్స్ ఏర్పాటు చేయించినట్లు పేర్కొన్నారు. తెలంగాణలోని హైటెక్సిటీ, రామప్ప టెంపుల్ ఇలా ఎన్నో ప్రాంతాలు వికసిత్ భారత్ను సూచిస్తాయని అన్నారు. మీరు ఇక్కడి నుంచి వెళ్లిన తర్వాత తెలంగాణ గురించి చెప్పటానికి చాలా స్టోరీస్ ఉంటాయని, గొప్ప సంస్కృతికి ఐక్యంగా తెలంగాణ ఉపయోగపడుతుందని మిస్ వరల్డ్ పోటీదారులను ఉద్దేశించి మాట్లాడారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల లేవి

తరువాయి భాగం

సంవత్సరాల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో ఇప్పటివరకు ఏదో విధంగా నెట్టుకొచ్చిన ప్రముఖ కాలేజీలు సైతం సిబ్బందికి జీతాలు చెల్లించలేక కోత పెడుతున్నాయి. తెలంగాణలో ఉన్నత విద్యకు సంబంధించి 20222023 నుంచి 20242025 అంటే గత ఆర్థిక సంవత్సరం వరకు రీయింబర్స్‌మెంట్ ఆ.ఫ్ ట్యూషన్ ఫీజు (ఆర్‌టీఎఫ్) పేరిట సుమారు రూ.7,500 కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆయా కాలేజీలకు చెల్లించాల్సి ఉంది. అందులో సగానికిపైగా ఇంజినీరింగ్ కాలేజీలకే చెల్లించాల్సి ఉంది. ప్రముఖ కాలేజీల్లో పది వేల లోపు ర్యాంకర్లు ప్రవేశాలు పొందుతారు. వారికి పూర్తి ఫీజు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన కాలేజీల్లో రూ.35,000 మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరిట చెల్లిస్తుంది. మిగిలిన మొత్తాన్ని స్టూడెంట్స్ చెల్లిస్తారు. ఈ కారణంగా టాప్ కాలేజీలకు భారీగా బకాయిలు ఉండటంతో సతమతం అమవుతున్నాయి.సుమారు మూడు సంవత్సరాల బకాయిలు పేరుకుపోవడంతో బోధన, బోధనేతర సిబ్బందికి శాలరీలు చెల్లించడం కాలేజీలకు కష్టంగా మారింది. హైదరాబాద్ శివారులోని ఓ కాలేజీ ఏప్రిల్ నెల జీతం సగమే ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి బోధనా రుసుములు వచ్చిన తరువాత మిగిలిన మొత్తాన్ని ఇస్తామని చెప్పింది. సిటీలో 4 దశాబ్దాల క్రితం నెలకొల్పిన మరో కాలేజీకి రూ.60 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. యాజమాన్య కోటా సీట్లను సైతం మెరిట్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుకు కేటాయించే ఆ కాలేజీల ఇప్పుడు నెలనెలా శాలరీ చెల్లించేందుకు ఇబ్బంది పడుతోంది. ఇక చిన్న కాలేజీలు నెలల తరబడి జీతాలు ఇవ్వడం లేదు.

ఘట్‌కేసర్‌లోని శ్రీనిధి కళాశాల తమకు రూ.92 కోట్ల బోధనా రుసుంల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని, తాము నెలకు రూ.5 కోట్లు జీతాలకు ఇవ్వాలని, ఈ పరిస్థితుల్లో తాము విద్యాసంస్థను నడిపే పరిస్థితి లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దాంతో ఇప్పటికే రూ.41.27 కోట్లకు ఆర్థిక శాఖ టోకెన్లు జారీ చేసినందున ఆ మొత్తాన్ని 4 వారాల్లో చెల్లించాలని కోర్టు ఇటీవల మధ్యంతర తీర్పును ఇచ్చింది. వాటిని వాయిదాల రూపంలో కూడా చెల్లించవచ్చని, మొదటి వాయిదా రూ.10 కోట్లు 2 వారాల్లో చెల్లించాలని ఆర్థిక శాఖను ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మొదటి వాయిదా చెల్లించింది. దీంతో మరి కొన్ని కాలేజీలు అదేబాటలో నడిచేందుకు సమాలోచనలు చేస్తున్నాయి. ఇప్పుడు హైకోర్టుకు సెలవులున్నాయని, అవి పూర్తికాగానే 50 నుంచి 60 కళాశాలలు పిటిషన్ దాఖలు చేయాలని భావిస్తున్నాయని ఓ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ తెలిపారు. తమకు కూడా బకాయిలు విడుదల చేయాలని ఫార్మసీ కళాశాలల సంఘం తరఫున ఇటీవల పిటిషన్ దాఖలు చేశామని, విచారణకు రావాల్సి ఉందని సంఘం గౌరవాధ్యక్షుడు రాందాస్ తెలిపారు. ఇప్పటికే మూడు సంవత్సరాల బకాయిలు ఉన్నాయని, కనీసం కొత్త విద్యా సంవత్సరం (20252026) నుంచైనా రీయింబర్స్‌మెంట్‌ను విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేయాలని, వారి నుంచి ఫీజు మొత్తాన్ని వసూలు చేసుకునేందుకు తమకు అనుమతి ఇవ్వాలని ఫార్మసీ కాలేజీల సంఘం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

# రోల్ మోడల్ గా తెలంగాణా రాష్ట్రం

తరువాయి భాగం

పయనింప చేసేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందించుకున్నామని ఆయన వెల్లడించారు. తెలంగాణా రైజింగ్2047 పేరుతో విజన్ డాక్యుమెంట్ రూపొందిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర 12 వ ఆవిర్భావ వేడుకలలో భాగంగా ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో సోమవారం జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గం రూపొందించిన తెలంగాణా రైజింగ్2047 విజన్ డాక్యుమెంట్ విశిష్టతను ఆయన వివరించారు. సంక్షేమం, సామజిక న్యాయం ,గ్రీన్ ఎనర్జీ,ఇన్నోవేషన్, ఇండస్ట్రీ,టూరిజంల అభివృద్ధికీ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. తెలంగాణా రాష్ట్రాన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టడమే విజన్ డాక్యుమెంట్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 18 నెలలుగా 25 లక్షల 35 వేల 964 మందికి 20,617 కోట్ల రుణమాఫీ అమలు పరచామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట సాగు అయిన వానా కాలం,యాసంగి పంటల దిగుబడి యావత్ భారతదేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టిందన్నారు

పండిన పంటను ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడమే కాకుండా ,కొనుగోలు చేసిన దాన్యానికి 24 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు తెలిపారు. అంతటితో ఆగకుండా వ్యవసాయ చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో సన్నాల ప్రోత్సాహనికీ గాను ఒక్కో క్వింటా ఒక్కింటికీ 500 రూపాయలు బోనస్ చెల్లించామన్నారు. రైతుపక్షపాతిగా ప్రభుత్వం తీసుకున్న విధాన పర నిర్ణయాలు వ్యవసాయ రంగంలో అరుదైన రికార్డులు నమోదు చేసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలకు తార్కాణంగా నిలిచిందన్నారు. అదే సమయంలో నీటిపారుదల రంగాన్ని ఆధునికరించేందుకు వినూత్న సంస్కరణలకు అంకురార్పణ చుట్టమన్నారు.

నాగార్జున సాగర్ ఎడమ కాలువ నుండి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్, జానాపహాడ్ బ్రాంచ్ కెనాల్ తో పాటు పలు ఎత్తిపోతల పథకాల ద్వారా రైతాంగానికి సమృద్ధిగా నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

దానికి తోడు నాగార్జున సాగర్ ఎడమ కాలువ తో పాటు మూసి,శ్రీరాంసాగర్ స్టేజ్ 2 ద్వారా సమృద్ధిగా నీరు అందిస్తున్నామన్నారు.అంతే కాకుండా ఇప్పటికే ఉన్న ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించడంతో పాటు అవసరమైన ప్రతి చోట నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఎత్తిపోతల పథకాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రధానంగా భూరికార్డులను ఆధునికరించి ప్రజల్లో ఏర్పడ్డ గందరగోళ పరిస్థితిలను నివారించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందని తెలిపారు. నీటిపారుదల రంగం నుండి విద్యావ్యవస్థ వరకు ప్రక్షాళన చేసి 2047 నాటికి తెలంగాణా రాష్ట్రాన్ని యావత్ భారతదేశంలొనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# మూడేళ్లలో అధికారంలోకి వస్తాం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



అమెరికాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అమెరికాలోని డాలస్ నగరంలోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు, బీఆర్ఎస్ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్నారైలు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల నాడు తెలంగాణ గడ్డమీద ఎలాంటి ఉత్సాహం కనిపించిందో ఇవాళ డాలస్‌లో కూడా అదే జోష్ కనిపిస్తుందని అన్నారు. ఇవాళ జరుగుతున్నది ఒక వేడుక మాత్రమే కాదు.. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సర్వస్వాన్ని ధారపోసిన ప్రతి ఒక్కరి గురించి మాట్లాడుకునే సందర్భం ఇది అని అన్నారు. అభివృద్ధి, ఆత్మ గౌరవం, తెలంగాణ అస్తిత్వ లక్ష్యాల సాధన కోసం 20 సంవత్సరాల క్రితం ఒక స్వప్నం చిగురించింది. తెలంగాణ ప్రజల పోరాటాలతోనే చరిత్ర సృష్టించబడింది. తెలుగువారికి రెండు రాష్ట్రాలు కాదు, మూడు రాష్ట్రాలు ఉన్నాయని టెక్సాస్ ను చూస్తే అనిపిస్తోంది.' అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలను జరుపుకుందాం అనుకున్నప్పుడు తెలంగాణ ఎన్నారైలు ఏకగ్రీవంగా సూచించిన నగరం డాలస్ అని తెలిపారు. ఇవాళ తనకు అమెరికాలో ఉన్నట్టు అనిపించడం లేదని. వేలాదిగా తరలివచ్చిన ఎన్నారైలు, వాళ్ల ఉత్సాహాన్ని చూస్తుంటే హైదరాబాద్‌లో ఉన్నట్టే అనిపిస్తుందని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో 2015లో పెట్టుబడుల కోసం డాలస్ నగరానికి వచ్చానని గుర్తుచేశారు. ఆనాడు ఆత్మవిశ్వాసంతో.. భవిష్యత్తు మీద నమ్మకంతో.. తెలంగాణ తరపున కేసీఆర్ దూతలుగా మేము చెప్పిన మాటలు, చేసిన వాగ్దానాలు నెరవేర్చడంతో పాటు చెప్పనివి కూడా ఎన్నో చేసి చూపించినందుకు గర్వంగా అనిపిస్తుందన్నారు.జీవితంలో కలలు చాలా మంది అంటారు. కానీ కొందరే సాకారం చేసుకుంటారని కేటీఆర్ అన్నారు. 'ఒక విశ్వాసంతో, ఒక నమ్మకంతో, గుండె నిబ్బరంతో, తమ నమ్మకాన్ని పెట్టుబడిగా మలిచి స్వశక్తితో పైకి ఎదగడాన్ని చాలామంది అమెరికన్ డ్రీమ్ అంటారని.. మీరు ఎలా అయితే ఒక స్వప్నాన్ని చూశారో 2001 సంవత్సరంలో ఒక బక్క పలచని మనిషి కూడా ఒక కల కన్నాడు. ఆ కల తన కోసం కాదు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోసం కన్నాడు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహాత్ముడి స్ఫూర్తితో.. బోధించు సమీకరించు పోరాడు అని చెప్పిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా.. ఐ హేవ్ ఏ డ్రీమ్ అని గర్జించిన మార్టిన్ లూథర్ కింగ్ స్ఫూర్తిగా చిమ్మచీకట్లలో ఒకే ఒక్కడుగా బయలుదేరి ఉద్యమ బాట నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపండి అని పిలుపునిచ్చిన ఒకే ఒక నాయకుడు కేసీఆర్. శూన్యం నుంచి సునామి సృష్టించి, తెలంగాణ మిషన్ ఇంపాజిబుల్ అన్న పరిస్థితి ని మిషన్ పాజిబుల్ అన్న పరిస్థితికి తెచ్చి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్. ఆనాడు కేసీఆర్ పిలుపు మేరకు సకలజనులు ఏకమై అపూర్వ పోరాట సన్నివేశాలను ఆవిష్కరించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారు.' అని తెలిపారు.

**మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తాం**

అమెరికా గడ్డపై కూడా ఎన్నారైలు.. మాతృభూమి కోసం జై తెలంగాణ అని నినదించి తమ పోరాట స్ఫూర్తిని ఘనంగా చాటారని కేటీఆర్ అన్నారు. కుట్రలను ఛేదించి, కుతంత్రాలను ఎదిరించి, అవమానాలను అధిగమించి అవరోధాలను కూకటి వేళ్ళతో పెకిలించి ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వంలో ఏదైతే ఈ సుదీర్ఘ ప్రయాణం జరిగిందో ఇది దేశ రాజకీయ చరిత్రలోనే అత్యంత కీలకమైన రాజకీయ అధ్యాయమని తెలిపారు. మళ్లీ మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని.. తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు.

**మన ఆత్మగౌరవం ఆకాశమే హద్దుగా ఉప్పొంగింది**

'ఏ దేశమేగినా.. ఏ పీటమెక్కినా.. పుట్టిన గడ్డ పేరు వినగానే ఎవరికైనా పులకింత కలుగుతుంది. ఇక్కడ డల్లాస్ లో జై తెలంగాణ అని అందరూ నినదించినప్పుడు గుండెలనిండా మన ఆత్మగౌరవం ఆకాశమే హద్దుగా ఉప్పొంగింది.' అని అన్నారు. 'మాతృభూమి మీద మమకారంతో ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి వందనం.. అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు' తెలిపారు.

**పొజిషన్‌లో ఉన్నా.. అపోజిషన్‌లో ఉన్నా.. మాకు తెలంగాణనే ఫస్ట్!**

పదేళ్లపాటు ప్రభుత్వంలో ఉన్నప్పుడు దాన్ని బరువులా భావించలేదని.. బాధ్యతలా భావించామని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితోనే ప్రభుత్వాన్ని నడిపినందుకు అనితర సాధ్యమైన ఎన్నో విజయాలు సొంతమయ్యాయని అన్నారు. విడిపోతే విఫల రాష్ట్రం అవుతుందని హేళన చేసిన చోటనే విజయకేతనం ఎగరవేశామని.. మిమ్మల్ని పరిపాలించే నాయకులు ఉన్నారా అని గెలిచేసిన నోళ్ళతోనే మాకు కూడా మీలాంటి నాయకులు ఉంటే బాగుంటుందనిపించామని గుర్తుచేశారు. స్వరాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడంలో ఏ ఒక్క అవకాశాన్ని కూడా కేసీఆర్ నాయకత్వంలో వదులుకోలేదని తెలిపారు. మొన్నటి ఎన్నికల్లో ఓట్లల్లో వెనుకబడ్డాం కావచ్చు కానీ తెలంగాణను ప్రేమించడంలో ఎన్నటికీ వెనుకబడమని స్పష్టం చేశారు. పొజిషన్‌లో ఉన్నా అపోజిషన్ లో ఉన్నా కచ్చితంగా మాకు తెలంగాణ ఫస్ట్, ఇండియానే ఫస్ట్ అని తెలిపారు.

**ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుంది**

అమెరికాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ మట్టి వాసనను మోసుకొచ్చి అగ్రరాజ్యంలో వెదజల్లుతున్న ప్రతిభావంతులు మీరు.. ఖండాలను దాటి వచ్చి తెలంగాణ జెండాను రెపరెపలాడిస్తున్నది మీ నైపుణ్యమని కొనియాడారు. 'మీ విజ్ఞానం మీ దక్షతకు వందనం.. తెలంగాణ రత్నాలు మీరు. భారతజాతి ముద్దుబిడ్డలు మీరు. తెలుగు తేజాలు మీరు. ఉద్యోగాల్లో--- వ్యాపారాల్లో--- పారిశ్రామిక రంగంలో మీ సత్తాను, సమర్థతను ప్రదర్శిస్తూ వేల మైళ్ల దూరంలో రాణిస్తూ భారత మాత ముద్దుబిడ్డలుగా తెలంగాణ తెలివికి ప్రతీకలుగా నిలుస్తున్న మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.' తెలిపారు.నాటి ఉద్యమంలో అయినా.. పదేళ్ల ఉజ్వల ప్రయాణంలో అయినా తెలంగాణ ఎన్నారైలు పోషించిన పాత్ర అద్వితీయమని కేటీఆర్ కొనియాడారు. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ సువర్ణ అక్షరాలతో మీ పాత్ర లిఖించబడి ఉంటుందని తెలిపారు .ఇక్కడ కనిపిస్తున్న ఆడబిడ్డలు పుట్టిన గడ్డకు వేలాది మైళ్ల దూరంలో ఉన్నా ఏనాడు బతుకమ్మను మరిచిపోలేదని అన్నారు. బతుకునిచ్చిన తెలంగాణ తల్లిని కూడా మర్చిపోలేదన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కంటికి రెప్పలా కాపాడుతూ పిల్లలకు భారతీయ సంస్కృతిని నేర్పిస్తున్న ఆడబిడ్డలందరికీ పేరుపేరునా హృదయపూర్వక వందనాలు తెలిపారు.

**అమెరికా విద్యార్థులకు అండగా ఉంటాం**

అమెరికాలో మన విద్యార్థులకు వస్తున్న ఇబ్బందులను తొలగించడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందని కేటీఆర్ తెలిపారు. లీగల్ సెల్ ఏర్పాటు చేసి మన విద్యార్థులకు అండగా నిలబడతామని స్పష్టం చేశారు. కేసీఆర్ దూతగా మీకు మాట ఇస్తున్నానని చెప్పారు.. విజ్ఞాన ఆధారిత సమాజాలే ఇవాళ ప్రపంచంలో అగ్రగాములుగా ఉన్నాయని తెలిపారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి అంతగా భయపడాల్సిన అవసరం లేదన్నారు. మార్పు అనివార్యం.. ఆ మార్పుకు మనం అలవాటు పడాలి. దాన్ని ఆస్వాదించాలని సూచించారు. అప్పుడే మనం నిలబడగలుగుతామని అన్నారు.

# అంతర్జాతీయ వైమానిక రంగంలో భారత్ కీలకపాత్ర

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలకపాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని మోదీ చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం (IATA) 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారం నాడు పాల్గొన్నారు. విమానయాన రంగంతోపాటు అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 'ఈ సదస్సులో చర్చించిన అంశాలు ప్రపంచ వైమానిక రంగంలో కొత్త దిశకు మార్గం సుగమం కావాలి. ఈ రంగంలో లెక్కలేనన్ని అవకాశాలను మనం అందిపుచ్చుకుని, వాటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకోగలమనే నమ్మకం నాకు ఉంది. ఇవాళ వందలాది కిలోమీటర్ల దూరాలు, ఖండాతర ప్రయాణాలు కొన్ని గంటల్లోనే చేయగలుగుతున్నాం. అయితే 21వ శతాబ్దపు ప్రపంచ కలలు, మన అనంతమైన ఊహలు ఆగిపోకూడదు. నూతన ఆవిష్కరణలు, సాంకేతికత అప్‌గ్రేడేషన్ గతం కంటే ఎంతో వేగంగా ముందుకు వెళ్తున్నాయని' మోదీ అన్నారు. నాలుగు దశాబ్దాల తర్వాత ఈ ఈవెంట్ ఇండియాలో జరుగుతోందని, ఈసారి చాలా మార్పులు వచ్చాయని ప్రధాని అన్నారు. ఇవాళ ఇండియా మరింత ధీమాతో ఉందని, గ్లోబల్ ఏవియేషన్ ఎకోసిస్టమ్‌లో భారత్ అతిపెద్ద మార్కెట్ మాత్రమే కాకుండా, విధాన నాయకత్వం, నవీకరణ, సమ్మిళత వృద్ధికి ప్రతీకగా ఉన్నామని చెప్పారు. ఈరోజు గ్లోబల్ స్పేస్ ఏవియేషన్ కన్వర్జెన్స్‌లో లీడర్‌గా భారత్ నిలిచిందని, దేశీయ పౌర విమానయాన రంగంలో గత దశాబ్ద కాలంలో ఇండియా చారిత్రక ఎదుగుదల అందరికీ తెలిసిందేనని అన్నారు. కాగా, ఐఏటీఏ 81వ వార్షిక సాధారణ సమావేశంతోపాటు ప్రపంచ వైమానికి రవాణా శిఖరాగ సదస్సు (డబ్ల్యూఏటీఎస్) కూడా జూన్ 1న మొదలై జూన్ 3 వరకూ జరుగనుంది. ఈ సమావేశంలో ప్రపంచ విమానయాన పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, అంతర్జాతీయ ప్రసార మాధ్యమాల ప్రతినిధులు సహా 1,600 మందికి పైగా ప్రతినిధలు హాజరవుతున్నారు



# భూ సమస్యలు పరిష్కరిస్తాం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి తెలంగాణలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. భూభారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని, రేపట్నుంచి ఈనెల 20 వరకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని తెలిపారు.జనగామ జిల్లాలోని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామాలకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తుందని, అన్ని మండలాల్లో శిక్షణ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని పునరుద్ఘాటించారు. సర్వేయర్ల కొరత సమస్య పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని, లైసెన్స్డ్ సర్వేయర్లుగా 6 వేల మందిని తీసుకునేందుకు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 10,956 రెవెన్యూ గ్రామాలకు గాను 3500 మంది గ్రామ పరిపాలన అధికారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మొత్తంగా ఐదేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, 15 నెలల్లోనే నాలుగున్నర లక్షల ఇళ్ల మంజూరును చేపట్టినట్లు చెప్పారు. 400 నుంచి 600 చదరపు అడుగులలోపు మాత్రమే ఇళ్లను నిర్మించుకోవాలని, వాటికి సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించే ప్రక్రియ జరుగుతుందని మంత్రి శ్రీనివాస రెడ్డి తెలిపారు. కొత్తగా 17 లక్షల మందిని రేషన్ కార్డులలో నమోదు చేశామని, కొత్త రేషన్ కార్డులు త్వరలోనే మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 58 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. సన్న రకం వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాజీవ్ యువ వికాసాన్ని సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికే లబ్ధి చేకూర్చాలని మరి కొంత సమయం తీసుకుంటున్నట్లు తెలిపారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
03.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ఈనెల 11న కాళేశ్వరం కమిషన్ ముందు హాజరవుతా

తరువాయి భాగం

విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా కేసీఆర్ విజ్ఞప్తి మేరకు విచారణ తేదీని ఈనెల 11కు మార్చారు. ఈ మేరకు కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరుపుతున్న పీసీ ఘోష్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది. జూన్ 5న విచారణకు కేసీఆర్ రావాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసుల్లో పేర్కొంది. అలాగే జూన్ 6న ఎమ్మెల్యే హరీశ్రావు, జూన్ 9న ఎంపీ ఈటల రాజేందర్కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ ముగ్గురు కమిషన్ కార్యాలయంలో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ప్రాజెక్టు, ఆనకట్టల నిర్మాణంపై అప్పటి ప్రభుత్వ పెద్దలను సైతం కమిషన్ విచారించనుంది. సీఎంగా, కొంతకాలం ఇరిగేషన్ మంత్రిగా ఉన్న కేసీఆర్, కొంతకాలం ఇరిగేషన్, ఆర్థిక మంత్రిగా ఉన్న హరీశ్రావు, కొంతకాలం ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ పని చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ అనంతరం పరిణామాల దృష్ట్యా బీజేపీలో చేరిన కూడా కమిషన్ విచారణకు పిలిచింది. సహజ న్యాయసూత్రం ప్రకారం ముగ్గురి వాదనలను వినాలని కమిషన్ నిర్ణయించింది. ముగ్గురి వాగ్మూలాలను పీసీ ఘోష్ కమిషన్ రికార్డ్ చేసుకోనుంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్ నిర్మాణం, డిజైన్, నిర్వహణ, పే అండ్ ఎకౌంట్స్, క్వాలిటీ కంట్రోల్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నీటిపారుదల, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇలా ఎందరినో విచారించింది. ఇప్పుడు తాజాగా కేసీఆర్, హరీశ్రావు, ఈటల రాజేందర్లకు నోటీసులు పంపింది. వారు విచారణకు వస్తారేమో ఆ తేదీ వరకు ఆగాల్సిందే. అలాగే కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన కొండ పోచమ్మసాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఫిర్యాదుపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విచారణ ప్రక్రియను ప్రారంభించింది. విచారణలో భాగంగా ఈనెల 26 నుంచి వచ్చే నెల నాలుగో తేదీ వరకు విచారణకు రావాలని ఏకంగా 63 మంది ఇంజినీర్లను పిలిచింది. ఈ విచారణ ఎనిమిది రోజుల పాటు జరగనుండగా, రిజర్వాయర్ నిర్మాణ సమయంలో పని చేసిన ఏఈఈలు మొదలుకొని ఇంజనీర్ ఇన్ చీఫ్ల వరకు హాజరు కావాల్సి ఉంది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ రామచంద్రాపురం యూనిట్ ఎస్పీ, నీటి పారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్కు రెండు రోజుల క్రితం లేఖ రాశారు.



# కర్నాటక హైకోర్టును ఆశ్రయించిన కమల్ హాసన్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



ప్రముఖ నటుడు కమల్ హాసన్ కర్నాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆయన నటించిన థగ్ లైఫ్ సినిమాను ఆ రాష్ట్రంలో విడుదలయ్యే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఆయన పిటిషన్ లో పేర్కొన్నారు. మణిరత్నం దర్శకత్వంలో నిర్మించిన థగ్ లైఫ్ ఈనెల 5న దేశవ్యాప్తంగా విడుదల కానుంది. కాగా కొద్దిరోజుల చెన్నైలో 'థగ్‌లైఫ్' మూవీ ఆడియో కార్యక్రమానికి కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ కూడా వచ్చారు. ఈ సందర్భంగా కమల్ ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం, తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్నడ) తమిళం నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు' అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. దీంతో ఆయన మాటలపై పెద్ద దుమారం రేగింది.. ఆయన వ్యాఖ్యలపై కన్నడ సంఘం మండిపడింది. వెంటనే క్షమాపణ చెప్పాలని, లేకుండా తగిన పరిణామాలు ఎదురుకుంటారని హెచ్చరించింది. కానీ కమల్ మాత్రం తాను తప్పు చెస్తేనే క్షమాపణ చెపుతానని లేకుంటే చెప్పనని మొండికేశారు. దీంతో ఆగ్రహించిన కన్నడ ప్రభుత్వం కమల్ నటించిన ఏ సినిమాలు కూడా కర్నాటకలో విడుదల కాకుండా నిషేధాజ్ఞలు జారీ చేసింది. ఆ రాష్ట్ర సర్కార్ నిర్ణయాన్ని ఆయన తాజాగా హైకోర్టులో సవాల్ చేశారు.

# కార్యకర్తలను వేధించిన వారి పేర్లను రాసుకుంటున్నాం

- బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదు
- బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుంది
- మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా అజెండా



తరువాయి భాగం



అగ్రస్థానంలో ఉంది. నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని పొందాం. సివిల్స్‌కు ఎంపికైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం ఇస్తున్నాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలనేది ప్రభుత్వ ఉద్దేశం. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. రూ.200 కోట్లతో నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలు నిర్మిస్తున్నాం' అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు."ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాన్ని ప్రక్షాళన చేపట్టాం. ప్రభుత్వ వసతిగృహం విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచింది. ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకువస్తాం. పేదల ఆరోగ్యం కాపాడటమే ఈ ప్రభుత్వ లక్ష్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. దేశంలో దాదాపు వందేళ్ల క్రితం కులగణన జరిగింది. వందేళ్లలో జరగని కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక చర్యతో కేంద్రంలో కూడా కదలిక వచ్చింది. వచ్చే జనగణనలో కులగణన కూడా చేర్చుతామని ఇటీవల కేంద్రం ప్రకటించింది. కేంద్రం తీసుకున్న కులగణన నిర్ణయానికి తెలంగాణ కులసర్వేనే కారణం."

రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశంలోనే ముందున్నారని సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల తెలంగాణ పోలీసులు జాతీయ స్థాయిలో అవార్డులు కూడా అందుకున్నారని ఆనందించారు. డ్రగ్స్, నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసులు ముందున్నారని, సైబర్ నేరాల నివారణ, సొమ్ము రికవరీలో తెలంగాణ పోలీసుల పనితీరు నంబర్వన్ అని సంతోషించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భారత్ సమ్మిట్లో 100 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలోని పర్యాటక ప్రదేశాలు, గొప్ప కట్టడాలను ప్రపంచానికి చూపించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

9 మందికి రూ.కోటి పురస్కారం : తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిది మందికి కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు, సాహితీవేత్తలు ఇలా 9 మందికి రూ.కోటి నగదు పురస్కారాన్ని అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ముఖ్యమంత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర అవతరణ వేడుకల్లో పరేడ్ గ్రౌండ్స్లో సీఎం రేవంత్ రెడ్డి వారికి నగదు పురస్కారాన్ని అందించారు. ఎక్కా యాదగిరి రావు, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి, దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి, గోరటి వెంకన్ననలిమెల భాస్కర్కు కాళోజీ పురస్కారం : బహు భాషా సాహితీ వేత్త నలిమెల భాస్కర్కు కాళోజీ పురస్కారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. అలాగే 19 మంది పోలీసు అధికారులకు మెడల్ ఫర్ గ్యాలంట్రీ, 11 మందికి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులు ప్రదానం చేశారు.











విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
03.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# తెలంగాణ భవన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న పటాన్ చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి
- ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసిన హరీష్ రావు, శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**పటాన్ చెరు,విశాలభారతి**

బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి హరీశ్ రావు, రాష్ట్ర నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు వారు పార్టీ కార్యలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, నియోజవర్గ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఐఐటి జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

**విశాలభారతి,హనుమకొండ:**

ఐఐటి జేఈఈ అడ్వాన్స్2025 ఫలితాల్లో శ్రీ చైతన్య, హన్మకొండ, కో ఐపియల్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు.100 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు నలుగురు.వారులో గుష్మిత్ బండారి (హల్ టికెట్ నెంబర్ 256168046) 7 వ ర్యాంకు, సుంకర సాయి రిషాంత్ రెడ్డి హల్ టికెట్ నెంబర్ 256165327) 32 వ ర్యాంకు, షాగంటి త్రిశూల్ (హల్ టికెట్ నెంబర్. 256139036) 78వ ర్యాంకు, పుల్లూరి వెంకట నాగసాయిూష్ (హల్ టికెట్ నెంబర్ 2861700157 84 వ ర్యాంకు సాధించారు.అంతేకాక 1000 లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులు 11 మంది,5000 లో ర్యాంకులు సాధించిన విద్యార్థులు 20 మంది ఉన్నారు.ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యారులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డి.జి.యం చేతన్, అకాడమిక్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ, కొ ఐపియల్ ఇంచార్జీ ఉదయ్, ఎంపియల్ ఇంచార్జీ ఆనంద్, ఇతర ఉపాధ్యాయుని,

ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.ఈ విద్యార్థులు అంతా కో ఐపియల్, హన్మకొండలో చదివిన విద్యార్థులు కావడం గర్వంగా ఉందని ప్రిన్సిపల్ తెలిపారు.



# బొంతపల్లిలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన

**- పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు,విశాలభారతి**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొంతపల్లి గ్రామంలో ఎల్లమ్మ, పోచమ్మ, చిత్తారమ్మ మరియు నాగదేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ దేవతల ఆరాధన ద్వారా గ్రామానికి శాంతి, సమృద్ధి కలుగుతుందని చెప్పారు. దేవాలయాల నిర్మాణం, విగ్రహాల ప్రతిష్టాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు, మాజీ ఎంపీటీసీలు మహేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**దేవరుప్పల, విశాలభారతి:**

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను,బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి,దేవరుప్పుల మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి,బబ్బూరి శ్రీకాంత్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్ గౌడ్,మండల బిఆర్ఎస్ నాయకులు,మండల మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్&సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవాలు

**దేవరుప్పల, విశాలభారతి:**



తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ ఘనంగా నిర్వహించనుంది.ఈ వేడుకలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించనున్నారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించిన ఎస్సై ఊర సృజన్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలోనే గొప్పది ఇందిరమ్మ ఇండ్ల పథకం

- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.

**నారాయణపేట, విశాలభారతి:**



దేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒక గొప్ప పథకమని, ఇతర ఏ రాష్ట్రంలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఇచ్చే పథకం లేదని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26న పైలెట్ గ్రామాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించారని, ఇప్పుడు రెండో దశలో నారాయణ పేట పట్టణంలో 347 మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. మంజూరీ పత్రాలను అందుకున్న లబ్ధిదారులంతా వెంటనే తమ తమ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించుకోవాలని కలెక్టర్ సూచించారు. హౌసింగ్ అధికారులు మీ వద్దకు వచ్చి మీ మీ స్థలాల్లో మార్కింగ్ ఇస్తారని, బేస్మెంట్ స్థాయిలో లక్ష రూపాయలు ఇస్తారని, తర్వాత రూఫ్ లెవెల్, ఆ తర్వాత ఇంటి నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇతర జిల్లాలో ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మన జిల్లాలోనూ నిర్మాణాలు ప్రారంభించకపోతే వెనక బడి పోతామని వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని ఆమె సూచించారు. లబ్ధిదారులందరికీ కలెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టిఏ నెంబర్ పోషల్ రాజేష్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, హౌసింగ్ పీ డీ శంకర్ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సుధాకర్, బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సలీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు నెలకు రూ. 5000 పెన్షన్ ఇవ్వాలి

- బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**గరిడేపల్లి, విశాలభారతి:**



తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ తో పాటు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు రామకృష్ణ చారి తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలంగాణలో మలిదశ ఉద్యమంలో పాల్గొన్న పొలిటికల్ జేఏసీ బాధ్యులకు ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఒక్క నయా పైసా కూడా దక్కలేదని, ముఖ్యంగా హుజూర్నగర్ నియోజకవర్గంలో అనేక ఆటుపోట్లకు తట్టుకొని అనేక అవమానాలు భరిస్తూ ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ తెలంగాణ మలిదశి ఉద్యమకారులు అనేక మంది పాల్గొన్నారని వారికి పణిగిరి సీతారామచంద్రస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇళ్లలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నిజంగా అర్హత కలిగిన వారికి మాత్రమే ఇచ్చే విధంగా స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లుతో పాటు నెలకు 5000 రూపాయల పెన్షన్ 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భరోసా మరియు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మలిదశ ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ నూతన రాష్ట్ర ప్రభుత్వంలో పది సంవత్సరాలు అధికారం అనుభవించిన బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం వారిని చిన్నచూపు చూసిందని ఈ ప్రభుత్వ పై మలిదశ ఉద్యమకారులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలు అడియాశలు కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులపైన రాష్ట్ర ముఖ్యమంత్రి పైన ఉన్నదని ఆయన గుర్తు చేశారు.

తెలంగాణలో మళ్లీ దశ ఉద్యమంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు మైనార్టీ వర్గాలకు చెందిన వారు మాత్రమే చేసుకున్నారని అందుకే ప్రభుత్వ వారి పట్ల చిన్నచూపు చూస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మలిదశ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబ సభ్యులు గానీ రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు గానీ రాహుల్ గాంధీ కుటుంబ సభ్యులు గానీ నరేంద్ర మోడీ కుటుంబ సభ్యులు గాని ఎవరు ఆత్మ బలిదానం చేసుకోలేదని, 1400 మంది నవ యువ కిశోరాలు ఆత్మ బలిదానంతో ఏర్పడ్డ తెలంగాణలో అధికారం అనుభవిస్తున్న వారు. వారి కుటుంబాల బాగోగులను చూసుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన హితవు పలికారు.

# రాష్ట్ర ఆవిర్భావంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది

**తొర్రూరు, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ఎస్ టీ యూ జిల్లా అధ్యక్షుడు కె. సుధాకరా చారి అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడానికి తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ ఉద్యమంలో ఆయా రంగాలకు చెందిన వారు ఎంతో క్రియాశీలకంగా పని చేసినప్పటికీ గురువులు ఉద్యమానికి వెన్నుదన్నుగా పని చేశారని గుర్తుచేశారు. తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదన్నారు. ఉద్యమంలో పాల్గొనేందుకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ ఉద్యోగాలను మరియు వ్యక్తిగత సమయాన్ని త్యాగం చేశారన్నారు. వారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ నిబద్ధతను చాటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను వైభవంగా జరపడం గర్వకారణమని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



# జాతీయ జెండా ఎగురవేసిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్

**నారాయణపేట, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నారాయణపేటలో ఉన్న భీష్మరాజ్ ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఉదయం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేసారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం బలిదానాలు చేసిన ఉద్యమకారుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.చిత్రంలో తెలంగాణ ఉద్యమకారులు, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

# భూభారతి గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

- తాసిల్దార్ గోపాలకృష్ణ

**పినపాక, విశాలభారతి:**



భూభారతి గ్రామసభలను అన్ని గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నామని, ఆ తేదీలను ఖరారు చేసినట్లుగా పినపాక తాసిల్దార్ గోపాలకృష్ణ తెలియజేశారు. సోమవారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం 2025 అమలులో భాగంగా భూభారతి రైతు సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల వారిగా ఈ సదస్సులు నిర్వహిస్తునట్లు తహసిల్దార్ తెలిపారు. భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా జూన్ 3వ తేదీ నుంచి 20 తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఎందరో ఆత్మబలిదానాల ఫలితమే తెలంగాణ

**నారాయణపేట, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నారాయణపేట్ మాజీ శాసనసభ్యుడు యస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది ఆత్మబలిదానం గుర్తుచేస్తూ రాష్ట్ర ఆవిర్భావానికి పాల్పడ్డ ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేశారు.అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పార్టీ కార్యకర్త కృష్ణయ్య కుటుంబానికి రెండు లక్షల చెక్కును పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
03.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## పేరూరు ఎస్ఐ కృష్ణా ప్రసాద్ కు సీఎం చేతుల మీదుగా అవార్డు



**వాజేడు, విశాలభారతి:** వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కృష్ణ ప్రసాద్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా పోలీస్ మోడల్ ఫర్ గ్యాలరీ అవార్డు అందుకున్నారు. ములుగు జిల్లా వాజేడు మండలం ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తూ అనేక సేవలు చేస్తూ ప్రజలకు ప్రతిక్షణం అందుబాటులో ఉంటు తన కర్తవ్యాన్ని సవినంగా నిర్వహి స్తున్న పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ కు ఈ ప్రాంత ప్రజలు అవార్డు రావడంతో ప్రశంసాలు, అభినందనలు తెలియజేశారు.



# అమరవీరుల త్యాగాలను మరవద్దు

- **కొల్లూరు కేసీఆర్ నగర్ 93 బ్లాక్ అధ్యక్షుడు జయ్ కుమార్ గుప్తా**

**కూకట్ పల్లి,విశాలభారతి:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో తమ ప్రాణాలను సైతం కోల్పోయిన అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువద్దని కొల్లూరు లోని కేసీఆర్ నగర్ లో గల 93 బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్తా తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా 93 బ్లాక్ లో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని బ్లాక్ సభ్యులతో కలిసి జయ కుమార్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష నేతలపై ఉందని తెలిపారు.రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ పై ఉందని జయకుమార్ తెలిపారు.కార్యక్రమంలో 93 బ్లాక్ కు చెందిన ఫ్లాట్ ఓనర్స్ వివిధ పార్టీల నేతలు, మహిళలు పాల్గొన్నారు.



# బొంతపల్లిలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన

- **పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్**

**పటాన్ చెరు,విశాలభారతి** పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొంతపల్లి గ్రామంలో ఎల్లమ్మ, పోచమ్మ, చిత్తారమ్మ మరియు నాగదేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ దేవతల ఆరాధన ద్వారా గ్రామానికి శాంతి, సమృద్ధి కలుగుతుందని చెప్పారు. దేవాలయాల నిర్మాణం, విగ్రహాల ప్రతిష్టాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు, మాజీ ఎంపీటీసీలు మహేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**కమల నగర్లో కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెనగోని రవికుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో కమలా నగర్ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి , కాలనీ అధ్యక్షులు టీవీ రావు, మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పూలమ్మ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.**

**ఎల్బీనగర్ విశాలభారతి :**



# అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి** అసంఘటితరంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగాల వెల్డింగ్ కార్మికుల ట్రేడ్ యూనియన్ నూతన కార్యాలయ భవనాన్ని మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక రంగం నేపథ్యం నుండి వచ్చిన తాను అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లోనూ అసంఘటితరంగా కార్మికులకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రుద్రారం పీఏసీ చైర్మన్ పాండు, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, ఇస్నాపూర్ మాజీ సర్పంచులు శ్రీశైలం, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, గోపాల్, సీనియర్ నాయకులు మేరాజ్ ఖాన్, బండరాజు, రామకృష్ణ, సంఘం అధ్యక్షులు చిన్నారావు, కార్మికులు పాల్గొన్నారు.

# అమర వీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

- **తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి పాలన**
- **ఉద్యమకారులను గుర్తిస్తూ సకల జనులకు సమన్యాయం**
- **కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్**
- **చిట్కుల్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవతరణ దినోత్సవం**
- **జాతీయ జెండా ఆవిష్కరించిన నీలం**



**పటాన్ చెరు,విశాలభారతి:** ఎన్నో సంవత్సరాల అలుపెరుగని పోరాటం, ఎందరో అమరవీరుల త్యాగాలకు గుర్తు తెలంగాణ రాష్ట్రమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చిట్కుల్లోని ఎన్ఎంఆర్ కార్యాలయంలో, చిట్కుల్ అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజల పట్ల వివక్షతను వ్యతిరేకిస్తూ నీళ్లు, నిధులు, నియామకాలు, స్వపరిపాలన నినాదాలతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసి తొలి, మలి దశ ఉద్యమాలలో ఎంతో మంది తమ ప్రాణాలను అర్పించి స్వరాష్ట్ర కలను సాకారం చేశారని కొనియాడారు. తెలంగాణ గడ్డ పోరాటాలకు అడ్డ అని పదేండ్ల బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన తెలంగాణ ప్రజానీకం తెలంగాణ రాష్ట్ర కలని సాకారం చేసి తెలంగాణ ఆకాంక్షలకు విలువిచ్చిన కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తూ అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుందని వివరించారు. ముఖ్యంగా 10 ఏళ్ల పాలనలో అనగదొక్కబడిన వర్గాలకు పెద్ద పీట వేస్తూ ఇందిరమ్మ తరహాలో పాలన కొనసాగిస్తున్నాడన్నారు. అన్ని కులాలకు వర్గాలకు సమ న్యాయం లభించాలని దేశానికి ఆదర్శంగా నిలిచేలా బీసీ కులగణనను చేపట్టడంతో పాటు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి చారిత్రాత్మక ఘట్టాలకు తెరతీసారని ప్రశంసించారు. సకల జనులకు సంక్షేమం లభించినప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యమని నమ్మిన రేవంత్ రెడ్డి ఆ తరహాలోనే సుపరిపాలన అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాడని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యం చేయబడిన అమరుల కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ అమరు త్యాగాలను గుర్తిస్తున్నారని అదే విధంగా తెలంగాణ కవులకు కోటి రూపాయల నగదు పురస్కారం ఈరోజు అందజేస్తున్నారు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, సుధాకర్ రెడ్డి, ముత్తంగి అశోక్, షేక్ అజ్జు, వెంకటేష్, మురళి, సురేష్, శ్రీనివాస్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు, ఘనంగా జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. తెలంగాణ పోరాటంలో అమరులైన పోరాట యోధులకు నివాళులర్పిస్తూ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో బీసీల ఆత్మ గౌరవం కోసం మరోక సామాజిక ఉద్యమం చేయాలని అన్నారు.సమాజంలో "మేమెంతో మాకంత" అనే నినాదంతో ప్రతి ఒక్కరికి సమాన వాటా కల్పిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అందరికీ వెనుకబడిన కులాలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పించాలి, అదే విధంగా విద్యా ఉద్యోగ రాజకీయ వ్యాపార రంగాల్లో వాటా కల్పించాలని భేరి రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఒం గోరు శ్రీనివాస్ యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి బీసీ సంఘాల అధ్యక్షులు బండారి రమేష్‌యాదవ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ, మియాపూర్ బిసి సంఘం అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, సీనియర్ బీసీ నాయకులు డాకయ్య గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:** మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి గౌరెల్లి మాజీ సర్పంచ్ తూడుం మల్లేష్ డిమాండ్ చేశారు, మండల కేంద్రంలో స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల పదవి కాలంలో ప్రభుత్వం అందించిన సూచనలు, ఆదేశాల మేరకు గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.కానీ వాటి యొక్క బిల్లులు మాత్రం ఇప్పటివరకు చెల్లించకుండా పెండింగ్ లో ఉంచడం సరి



కాదని, సర్పంచులకు రావలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



## పండ్ల మార్కెట్‌లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **జాతీయ జెండా ను ఆవిష్కరించిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను చేసిన అమరులను స్మరించుకున్నారు, అమరుల ఆశయ సాధన కోసం అందరం తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునరంకితమవుదామని చిలుక మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ CH,భాస్కర చారి,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి L,శ్రీనివాస్,పాలక వర్గం సభ్యులు అంజయ్య,మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం తో పాటు మార్కెట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి

**విశాలభారతి,భీమదేవరపల్లి:** మండలంలోని ధర్మారం గ్రామంలో సోమవారం శ్రీ ఉమా పారదీవ ధర్మ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరై, లింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, “లింగేశ్వర స్వామి కృపతో గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని, రైతులు పంటల పండుగలు చూడాలని” ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైదాపూర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సైదాపూర్,విశాలభారతి:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం సైదాపూర్ మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ బోనగిరి నాగార్జున గౌడ్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో యాదగిరి,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తిరుపతి తో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల తో పాటు ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్, ఎల్ ఎస్ సి ఎస్ చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్, గుండేటి శ్రీనివాస, రెవెన్యూ పరిశీలకులు పీరంశెట్టి వినోద్ కుమార్, రేవెల్లి సతీష్ సీనియర్ అసిస్టెంట్ సంతోషిని, జూనియర్ అసిస్టెంట్ రాజకుమార్,వెంకటేష్,శరత్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కొత్తపల్లి హై స్కూల్లో సిల్వర్ జూబ్లీ వేడుకలు

- **1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఘన సమ్మేళనం**

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

స్నేహ బంధాలు మళ్లీ చిగురించాయి... బాల్య స్మృతులు మళ్లీ తెరపైకి వచ్చాయి... కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ (25 ఏళ్ల) వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడ్డాయి. ఈ సమావేశానికి మొత్తం 56 మంది పూర్వ విద్యార్థులు - 23 మంది మహిళలు, 33 మంది పురుషులు హాజరయ్యారు. చిన్ననాటి మిత్రులను కలుసుకోవడం, పాఠశాల ముంగిట తిరుగుతూ గుర్తుల లోకంలో తేలడం, అప్పటి గురువులను కలసి కృతజ్ఞతలు చెప్పడం వంటి భావోద్వేగ క్షణాలతో ప్రాంగణం మధురతతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో విద్యాబోధన చేసిన గురువులు వెంకట్ రెడ్డి, తారబాయ్, వెంకటయ్య, మల్లికార్జున్, రమేష్, నేతాజీ, శ్రీనివాస్ లు పాల్గొన్నారు. వారిని చూసిన విద్యార్థులు గర్వంతో పాటు గాఢమైన ప్రేమతో కరచాలనాలు చేశారు. గురువులు కూడా తమ విద్యార్థుల ప్రగతిని చూసి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నారు. పాఠశాల వారు చదువుకున్న స్థలం కాబట్టి అందులో మార్పులు చూసి ఆనందంతో పాటు ఆశ్చర్యం కూడా వ్యక్తం చేశారు. ఈ తరహా సమ్మేళనాలు నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావడమే కాకుండా, గురుశిష్య బంధాన్ని మరింత బలపరచేవిగా ఉంటాయని పెద్దలు అభిప్రాయపడ్డారు.



# మండల వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **ముల్కనూర్ సహకార సంఘంలో జెండా ఆవిష్కరించిన సంఘ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి**

**విశాలభారతి,భీమదేవరపల్లి:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. వివిధ రాజకీయ పార్టీల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కిషన్ రావు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. గ్రామ ప్రజలు, సిబ్బంది, యువత, మహిళలు, పెద్దలు భారీగా పాల్గొని కార్యక్రమానికి శోభాయమానంగా నిలిచారు. ముల్కనూర్ సహకార సంఘంలో సంఘ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉందని, ఈ రోజు మన రాష్ట్ర సంస్కృతిని, పోరాట చరిత్రను గుర్తు చేసుకునే పర్వదినం," అని పేర్కొన్నారు. స్థానిక ఎస్.ఆర్.కే ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థుల చేత జై తెలంగాణ నినాదాలతో ప్రాంగణం మార్మోగింది.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపీఎస్**

**సూర్యాపేట,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది అన్నారు. రాష్ట్ర అభివృద్ధి లో పోలీసులు కృషి చేస్తున్నారని తెలియజేశారు. సిబ్బంది అందరూ కర్తవ్య దీక్షతో పని చేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, సామాన్య ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ సేవలు అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి రవిందర్ రెడ్డి, ఏ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, ఏవో మంజు భార్గవి గారు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షులు రామ చందర్, సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, ఎస్ ఐ లు ఆంజనేయులు, ఏడుకొండలు, యాకూబ్, సైదులు, బాలునాయక్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, గోపి, ఆర్ ఎస్ఐ సురేష్, యం.అశోక్, కె.అశోక్, రాజశేఖర్, అన్వర్, ఏఎస్ ఐ లు, ఏఆర్ఎస్ఐ లు, సిబ్బంది ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
03.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
6
vishalabharathi Telugu Daily

## పోలీస్ స్టేషన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా డిఐ సంతోష్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు సహకారం అందించే విధంగా పోలీస్ సిబ్బంది కృషి చేయాలని వారు సూచించారు, శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు.

## GENERAL NEWS

# పల్లె వెలుగు పల్లె దాకా రాదా?

- **వేచిచూస్తున్న పల్లెలు... రాకపోయిన పల్లె వెలుగు**
- **రోడ్లున్నాయి... బస్సులు లేవు**
- **పలు గ్రామాల ప్రజలు డిపో మేనేజర్లకు, రవాణా శాఖ మంత్రి దృష్టికి తీసుకుపోవాలని విన్నపం**

**విశాలభారతి,భీమదేవరపల్లి:**




రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు పల్లె వెలుగు బస్సుల కొరతతో తీవ్రమైన ప్రయాణ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ముల్కనూర్, కొత్తకొండ, వేలేర్, షోడశపల్లి, మల్లికుదుర్ల, కుమ్మరిగూడెం, రాయగూడెం, తాటికాయల, చిన్న పెండ్యాల, స్టేషన్ ఘన్పూర్, రఘునాథపల్లి, జనగాం వంటి గ్రామాల్లో రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ, పల్లె వెలుగు బస్సుల సేవలు అందుబాటులో లేకపోవడం ప్రజలకు అనేక సమస్యలకు దారి తీస్తోంది.

**బస్సు లేక తీవ్ర ఇక్కట్లు**

ఈ మార్గాల్లో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, చిన్న వ్యాపారులు వంటి విభిన్న వర్గాలు రాకపోకల కోసం పూర్తిగా ప్రభుత్వ రవాణాపై ఆధారపడి ఉండగా, సరైన బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల వారు ప్రైవేట్ వాహనాలపై అధిక ధరలకు ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పూర్తిగా రూట్ కి సేవలు కల్పించకపోవడం వల్ల ప్రజలు రోజువారీ జీవితంలో తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. ప్రస్తుతం హుజురాబాద్, హుస్నాబాద్, జనగాం డిపోలకు చెందిన పలు రూట్లలో బస్సులు నడుస్తున్నా, అవి ఇప్పగూడెం, పాలకుర్తి, చాగల్, కోమల్ల, నిడికొండ, కరుణాపూర్, జనగాం మీదుగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.

**డిపో మేనేజర్లు దృష్టి సారించాలని ప్రజల విన్నపం**

ఆయా గ్రామాల ప్రజలు కొత్తకొండ, ముల్కనూర్, వేలేర్ వంటి గ్రామాలకు వెళ్లే వారికీ మార్గమధ్యంలో ప్రయాణానికి ఎలాంటి బస్సులు లేవు. ఇది ప్రయాణికులకు సమయం, ధనం రెండింట్లోనూ భారంగా మారుతోంది. ఆయా గ్రామాల ప్రజలు ప్రజలు హుస్నాబాద్, హుజురాబాద్, జనగాం డిపో మేనేజర్లు దృష్టి సారించి ఈ అంశంపై స్పందించాల్సిందిగా కోరుతున్నారు.

**బస్సు సౌకర్యం ఉంటేనే పల్లెల అభివృద్ధి సాధ్యం**

ఆయా రూట్లలో ప్రయాణించే వారికి కనీసం రోజుకు రెండు పల్లె వెలుగు బస్సులు ఏర్పాటు చేస్తే, గ్రామాల అభివృద్ధికి తోడ్పడే ప్రక్రియ మరింత వేగవంతమవుతుందనే నమ్మకంతో ఉన్నారు. ఇటీవలి కాలంలో పల్లె వెలుగు బస్సులు పలు ప్రాంతాల్లో నిలిపివేయడం వల్ల గ్రామాల మధ్య అనుసంధానం క్షీణించిన సంగతి తెలిసిందే. ఇదే సందర్భంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఈ సమస్యను దృష్టిలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామస్తులు మరియు ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా రాయగూడెం గ్రామానికి చెందిన ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, "బస్సు సౌకర్యం అందుబాటులో ఉంటేనే పల్లెల అభివృద్ధి సాధ్యం" అని అన్నారు. అందువల్ల రవాణా శాఖ వెంటనే స్పందించి, ఈ మార్గాల్లో పల్లె వెలుగు బస్సు సేవలు పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రజలకి, రైతులకి మెరుగైన విద్యుత్ సేవలు అందించాలి

- **7.61 కోట్ల రూపాయలతో నిర్మించిన సమీకృత జిల్లా విద్యుత్ కార్యాలయాన్ని ప్రారంభించిన**
- **రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

**సూర్యాపేట,విశాలభారతి:**

ప్రజలకి, రైతులకి మెరుగైన విద్యుత్ సేవలందించాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలో 7.61 కోట్ల రూపాయలతో నిర్మించిన సమీకృత జిల్లా విద్యుత్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ నంద్ లాల్ పవార్, టిజిఎస్ఎస్ డిసిఎల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లతో కలిసి రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం ఎక్కువగా సాగు చేస్తున్నందున రైతులకి విద్యుత్ సరఫరా నిరంతరాయంగా చేయాలనీ, వర్షాలు, పకృతి విపత్తులు సంభవించినప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. ఎస్ ఈ ఫ్రాంక్లిన్ ని తన కుర్చీలో మంత్రి కూర్చోబెట్టి రైతుల పట్ల మంచిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ వేణారెడ్డి, ఆర్డివో వేణు మాధవ్, ఈ ఈ కృష్ణారెడ్డి, డిఈ శ్రీనివాసులు, తహసీల్దార్ కృష్ణయ్య, ఎఈ శేఖర్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**సూర్యాపేట,విశాలభారతి:**




ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు గౌరవప్రదమైన వృత్తిని కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లకు, మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా స్త్రీ,శిశు ,సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లకు ప్రత్యుమన్యాయంగా ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వారికి ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా పైలెట్ ప్రాజెక్ట్ కింద సూర్యాపేట జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్లకు అన్నీ రకాల వసతులను కల్పించి ఉపాధి కొరకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు. శిక్షణ అనంతరం బ్యాంక్ లోన్లు అందించి స్వయం ఉపాధికి తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రూప, మిషన్ శక్తి కోఆర్డినేటర్ చైతన్య, ఫైనాన్స్ లిట్రసీ తేజస్విని, రేవతి, ఇరిగి కోటేశ్వరి, వినోద్, క్రాంతి, ట్రైనర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.




# సూర్యాపేటలో కెవిపిఎస్ రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణ తరగతులు

**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు.**

**సూర్యాపేట,విశాలభారతి:**

కులవివక్ష,అంటరానితనాన్నీ రూపు మాపడానికి,సామాజిక న్యాయ సాధన కోసం, భవిష్యత్తు సామాజిక ఉద్యమాల నిర్మాణం కోసం సుశక్తులైన కార్యకర్తలుగా తీర్చిదిద్దడానికి జులై 12, 13 ,14 తేదీలలో సూర్యాపేటలో మూడు రోజులపాటు జరుగు కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణా తరగతుల సన్నాహక సమావేశం జిల్లా కార్యదర్శి కోట గోపి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి 11ఏండ్ల పరిపాలన విధానం దళితుల జీవితాన్ని మరింత దుర్భరంలోకి పెట్టేసిందన్నారు. 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తున్నామని ప్రధానమంత్రి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని చెప్పారని, దేశంలో దారిద్రం పెరుగుతుందని, మరోవైపున ఆదాని,అంబానీ ఆస్తులు ఆకాశం ఎత్తుకు పెరుగుతున్నాయని విమర్శించారు.ఈ అసమానతల పెరుగుదలకు బిజెపి అనుసరిస్తున్న విధానాలే ప్రధాన కారణం అన్నారు. పూలే,అంబేద్కర్ ఆశయాలు కుల సమస్య పరిష్కార మార్గాలు,దోపిడీ మూలాలు, మతోన్మాదం ప్రతిఘటన పద్ధతులు వంటి అనేక అంశాలపై మూడు రోజులపాటు శిక్షణ తరగతులు కార్యకర్తలకు బోధించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర నలుమూలల నుండి ఎంపిక చేయబడిన 300 మంది కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ తరగతుల జయప్రదానికి జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మాల మహానాడు జిల్లా నాయకులు న్యాయవాది ఏడిండ్ల అశోక్, తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జె.నరసింహారావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు తక్కెళ్ళపల్లి శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే సస్పెండ్ చేయండి...

- **సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానన్న రాజాసింగ్**
- **నోటీసులు కాదు, సస్పెండ్ చేయాలని డిమాండ్**
- **ఎవరి వల్ల పార్టీకి నష్టమో ప్రజల ముందుంచుతానని వెల్లడి**
- **తనకు నోటీసులు ఇస్తారన్న ప్రచారంపై రాజాసింగ్ స్పందన**

**విశాలభారతి, హైదరాబాద్:**

బీజేపీ పెద్దలపై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ తనకు నోటీసులు జారీ చేయాలని యోచిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ఆయన సోమవారం తీవ్రంగా స్పందించారు. తనకు నోటీసులు ఇవ్వడం కాదు, ధైర్యముంటే తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆయన సవాల్ విసిరారు. తనను సస్పెండ్ చేస్తే పార్టీలోని కొందరి అసలు స్వరూపాలను బయటపెడతానని, అందరి జాతకాలు ప్రజల ముందు ఉంచుతానని హెచ్చరించారు.

కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు, నాయకత్వానికి దూరంగా ఉంటున్నారనే ఆరోపణలతో పాటు, వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారనే కారణంతో రాజాసింగ్‌కు పార్టీ షోకాజ్ నోటీసులు జారీ చేసేందుకు సిద్ధమవుతోందని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
03.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## ఘనంగా సిఐ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి, విశాలభారతి:**
కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి జర్నలిస్టు నాయకులు తొట్ల పరమేష్ గౌడ్, నాగరాజ్ యాదవ్, నామల శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, రాజు యాదవ్ , ప్రవీణ్ బంటు, పాల్గొన్నారు.




## నాటి తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేరడం లేదు

- ఎం. డేవిడ్ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి.

**సూర్యాపేట,విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు ఎర్ర జెండాను ఎగరవేసి,నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతం అన్ని రకాల దోపిడి ,పీడన,వివక్షత లు రద్దు కావాలని, మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకే అందాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అన్ని సెక్షన్ ల ప్రజలు పోరాడి కేంద్ర ప్రభుత్వ మేడలు వంచి పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఆమోదింప చేసుకొని సాధించుకున్నారని గుర్తు చేశారు. ఈ పోరాటంలో న్యూడెమోక్రసీ పార్టీ క్రియాశీలక పాత్ర పోషించి అనేక త్యాగాలు చేసిందని, తెలంగాణ భావజాలాన్ని ఆదివాస గూడల వరకు తీసుకెళ్ళి ప్రజలను ఉద్యమంలో భాగస్వామ్యం చేయించిందని అన్నారు. తెలంగాణ కోసం సాగర హారం,మిలియన్ మార్చ్,నిరహార దీక్షలు,వంట వార్పు, పెన్ డౌన్,మానవ హారం లాంటి అనేక పోరాటాలు జె ఏ సి నాయకత్వంలో కొనసాగిందని, అన్ని వర్గాల ప్రజలని చైతన్యవంతం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి,ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, పి వై ఎల్ అధ్యక్షులు నల్గొండ నాగయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, వీర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

- బీఆర్ఎస్ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్

**విశాలభారతి,ఎల్కతుర్తి:**
హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడాలి వద్ద జాతీయ జెండా. గులాబీ జెండా ఎగరవేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి సబ్బండ వర్గాల ప్రజలను ఏకం చేసి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ సాధించారని అన్నారు. విద్యార్థులు మేధావులు తెలంగాణ కోసం అమరులయ్యారని అన్నారు సాధించిన తెలంగాణను కెసిఆర్ రెండు పర్యాయాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశానికే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు అనంతరం ఎల్కతుర్తి మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గొల్లె మాధవి మహేందర్ నూతన గృహప్రవేశం జరుపుకోగా వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగేడ మహేందర్ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ మండల సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర ఆవిర్భావం

- మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి

**విశాలభారతి,ఎల్కతుర్తి:**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సర్కిల్ సెంటర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని అలపించారు. తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే సిద్ధించిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి, బొల్లె పోగు రమేష్ బాబు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి), యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మండ సుమన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గొర్రె ఆదం, బచ్చు బాపురావు, అంబాల రమేష్, బత్తిని శ్రీనివాస్, మేకల బాబు, కుర్ర ప్రకాష్, వీరమల్లు, రంజిత్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## న్యూ శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ అకాడమీకి అనుమతులు ఏవి...

- కాలాపత్తార్ లో న్యూ శ్రీ గాయత్రి అకాడమీ నిర్వాహకం
- అకాడమీ పేరుతో జూనియర్ కాలేజ్ నిర్వహణ
- రంగుల బ్రోచర్లు చూపించి అడ్డగోలుగా ఫీజులు వసూలు
- హైదరాబాద్ జిల్లాలో అనుమతులు లేని ప్రైవేట్ కాలేజీలకు డిఐఓ పూర్తి సహకారం







**హైదరాబాద్, విశాలభారతి:**
జిల్లాలో విచ్చలవిడిగా ప్రైవేటు కాలేజీలు పుట్టుకొస్తున్నాయి. హైదరాబాద్ జిల్లా కాలాపత్తర్ లో శ్రీ గాయత్రి విద్య వ్యాపారం చేస్తుంది.అకాడమీల పేరుతో విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. అకాడమీ పేరుతో జూనియర్ కాలేజ్ నిర్వహిస్తోంది.ఇంటర్ బోర్డు నామ్స్ పాటించకుండా జూనియర్ కాలేజ్ బోర్డు పెట్టి అకాడమీల పేరుతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తుంది. బ్రోచర్లు చూపించి తల్లిదండ్రులను మోసం చేస్తూ ఫీజులు దండుకుంటున్నారు. ప్రైవేట్ కాలేజీలకు అనుమతులు లేకుండా నడుస్తున్న జిల్లా డిఐఓ మాత్రం పట్టించుకోవడం లేదు. ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం తాను పంపిన రిపోర్టర్ వేదం అంటూ తప్పుడు రిపోర్ట్ లు ఇంటర్ బోర్డుకు పంపడం ప్రైవేట్ కాలేజీలతో కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న చూసి చూడనట్టు వదిలేసిన సెక్రెటరీ ఇంటర్ బోర్డులో ఏళ్లుగా ఉన్న అధికారులను తక్షణమే మార్పు చేయవలసి ఉండగా వారికి వత్తాసు పలుకుతున్నారు.

**ఇంటర్ బోర్డు... డి ఐ ఓ పై చర్యలు ఏవి...**
అనుమతులు లేని ప్రైవేట్ కాలేజీలకు అండగా నిలుస్తున్న డి ఐ వో పై ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవడం లేదు. ప్రైవేటు కార్పొరేట్ కాలేజీలో ఇష్టారాజ్యానికి మద్దతు ఇస్తూ వారికి కనుసన్నలో హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్నారు.ఎవరు ఏమైనా కానీ ఎన్ని ఫిర్యాదులు అయిన చేసుకుని అయిన నాకు నచ్చినట్లు ఉంటానని, అనుమతులు లేని కాలేజీలకు, అకాడమీలకు బాసటగా ఉంటానని డి ఐ వో చెప్పకనే చెబుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తు తో పని లేదు, తల్లిదండ్రులు ఏమైనా అవసరం లేదు, ఇంటర్ బోర్డు కు చెడ్డపేరు వచ్చిన పర్వాలేదు అంటూ తన వ్యవహారశైలి ని చూపిస్తూ అక్రమంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో విద్యార్థుల జీవితాలను నాశనం చేయడానికి డి ఐ వో పనిచేస్తున్నట్లు గా ఉంది.ఇంటర్ బోర్డు సెక్రటరీలు మారిన ఏళ్లుగా త్రిష్ట వేసిన జిల్లా అధికారుల పై ఇంటర్ బోర్డు సెక్రటరీ మార్పు చేయడం లేదు ఎందుకు... ఎవరికి వారే ప్రైవేట్ కాలేజీలతో విచ్చలవిడిగా కుమ్మక్కై ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఇంటర్ బోర్డు అధికారులు కళ్ళు తెరవాలి.అకాడమీల పేరుతో అనుమతులు లేని కాలేజీల పై చర్యలు తీసుకోవాలి.వెంటనే డీఐఓ అధికారుల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి.వీటి చెర నుండి విద్యార్థుల భవిష్యత్తును,తల్లిదండ్రులను కాపాడాలి




### అకాడమీల పేరుతో పుట్టగొడుగుల ప్రైవేట్ కాలేజీలు...

ఖాళీ స్థలం కనబడిన, అపార్ట్మెంట్లు ఖాళీగా ఉన్న వాళ్ళకి అది చాలు.ఇదే అదునుగా అందిందే అవకాశంగా భావించి జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేని కాలేజీలు పుష్కలంగా పుట్టుకొస్తున్నాయి.ఎక్కడ లేని ఫీజులు తీసుకుంటూ విద్యార్థి తల్లిదండ్రుల రక్తపు మాంసాలతో వ్యాపారం చేస్తున్నారు.పలు రకాల తోకల పేరుతో మోసం చేస్తూ లాభార్జనే ధ్యేయంగా పని చేస్తున్నారు.పైగా వారికి ఇంటర్ బోర్డు అధికారులే సహకరిస్తున్నట్లుగా ఉంది. తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ, ప్రైవేటు కాలేజీలతో అధికారులు కుమ్మక్కై అడ్డదారులు తొక్కుతున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి.ఇదంతా డి ఐ ఓ కనుసన్నల్లో జరుగుతుంది.

## అకాడమీ పేరుతో క్సేవియర్ కాలేజీ మాయాజాలం

- ఒకచోట అనుమతి ఉండి మరోచోట కాలేజీనిర్వహణ
- 50% కన్సేషన్ తో కోర్స్ ఆఫర్స్
- విద్యార్థి తల్లిదండ్రులనుఆకట్టుకునే ప్రయత్నం
- కాలేజీ అనువుగా లేకున్నా తరగతుల నిర్వహణ
- అనుమతి లేకున్నా యథేచ్ఛగా అడ్మిషన్స్
- చోద్యం చూస్తున్న అధికారులు







**హైదరాబాద్,విశాలభారతి:**
జిల్లాలో పలు విద్యాసంస్థలు విచ్చలవిడిగా విద్యను వ్యాపారం చేస్తూ బహిరంగంగా ఫీజులు వసూలు చేస్తూ నిరుపేదలకు విద్యను దూరం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతి తీసుకుని ఒక ప్రాంతంలో కాలేజీ నిర్వహిస్తుండగా మరోచోట ఆ కాలేజీ పేరుతో అనుమతి లేకుండా అడ్మిషన్స్ బోర్డు పెట్టి ఫీజులు వసూలు చేస్తుంది క్సేవియర్ కాలేజీ. ఎవరు అడ్డు చెప్పేవారు లేకపోవడంతో అకాడమీ పేరుతో లక్షలకు లక్షలు ఫీజులను వసూలు చేస్తుంది. ఒక చోట అనుమతి ఉండి మరోచోట కాలేజీ నడిపిస్తున్న క్సేవియర్ పై అధికారులు కన్నెత్తి చూడడం లేదు.

**ఒకచోట అనుమతులు ఉండి మరోచోట నిర్వహణ...**
జిల్లాలో చాలావరకు కాలేజీలు విద్యను వ్యాపారంగా చేస్తున్నాయి.ఒకచోట అనుమతి పొంది మరోచోట అదే పేరుతో కాలేజీ ని నిర్వహిస్తున్నాయి.అయితే విద్యార్థి తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు. అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ వారిని పిండి పిప్పి చేసి అక్రమంగా సంపాదించిన డబ్బుతో బిల్డింగ్లు మీద బిల్డింగ్లు కడుతున్నారు. ఇన్ని జరుగుతున్నా అధికారులు మాత్రం మౌనంగా ఉంటూ ప్రైవేటు యాజమాన్యాలకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూలంగా ఉంటున్నారు. ఇంటర్ బోర్డు వారిపై చర్యలు తీసుకోవడం లేదు.

**అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి...**
ఒక కాలేజీ ఒకేచోట అనుమతి ఉండాలి కాని ఆ పేరుతో మరోచోట అనుమతి పొంది లాభార్జన ధ్యేయంగా వ్యాపారం చేస్తున్నారు. ప్రైవేటు కాలేజీ చాలా చోట్ల ఎన్నో రకాల పేర్లతో అకాడమీ అని చెప్పి నాణ్యమైన చదువుకోసం ఎదురుచూసే విద్యార్థులను నిట్టనిలువునా మోసం చేస్తున్నాయి. ఎన్నో ఆశలతో కాలేజీలో విద్యార్థులు చేరితే అడ్మిషన్ ఫీజు తో మొదలై ఈ ఫీజు,ఆ ఫీజు అంటూ విద్యార్థులను, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ఇలా పూటకు ఒక కాలేజీ అక్రమంగా ఎలాంటి అనుభూతి లేకుండా వస్తుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. క్సేవియర్ కాలేజీ వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలి. వారి యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఇంటర్ బోర్డు, సంబంధిత అధికారులు ఇలాంటివి మరలా జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.అక్రమంగా అనుమతులు లేని కాలేజీలపై అధికారులు కొరడా చూపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## వినయ్ రెడ్డి కృషితో పేదలకు ఇందిరమ్మ ఇల్లు

- కృతజ్ఞతలు తెలిపిన తోట ప్రియాంక దీపక్ రాజ్

**విశాలభారతి,ఆర్మూర్ :**
సేవా కార్యక్రమాల్లో ముందుండే ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలోనూ విశేష కృషి చేస్తున్నారు. ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను చేరవేస్తున్నారు. ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా పలు మండలాల్లోని అర్హులు దరఖాస్తులు చేసుకోగా.. వినయ్ రెడ్డి చొరవతో నిజమైన అర్హులకు ఇండ్లు మంజూరయ్యాయి. ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా పారదర్శకంగా ఇల్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాక్లూర్ మండలం ముత్యం పల్లి గ్రామానికి చెందిన తోట ప్రియాంక దీపక్ రాజ్ దంపతులు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందడంతో హర్షం వ్యక్తం చేశారు. వినయ్ రెడ్డి కృషితో తమకు ఇల్లు మంజూరైందని, ఆయనకు రుణపడి ఉంటామని అన్నారు. ప్రభుత్వ అధికారుల సూచనలు, నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం చేసుకుంటామని, ప్రజాపాలనలో నిజమైన అర్హులకు లబ్ధి జరుగుతోందని, పేదల సొంతింటి కల సాకారం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా తోట దీపక్ రాజ్ సీఎం రేవంత్ రెడ్డి సర్కారుకు ధన్యవాదాలు తెలిపారు.





## ముసలి వెంట్రుకలు వస్తే ఛాన్సివ్వరా?

యూత్ ని థియేటర్లకు రప్పించాలంటే, తెర నిండుగా గ్లామర్ వండాలి. ఉరకలెత్తే వయసు మిసమిసలు వేడెక్కిస్తుంటే, బెడ్ రూమ్, బాత్రూమ్ సన్నివేశాల్లో గ్లామరసం పండించే యవ్వనశిరులు రోమాంచిత సన్నివేశాల్లో రెచ్చిపోతే జనాన్ని థియేటర్లకు రప్పించడం పెద్ద కష్టమేమీ కాదు! అయితే ఇవన్నీ ఉన్నా, మంచి కథ, కథనం, నటీనటులు, మ్యూజిక్ ఇలా చాలా కుదరాలి. అయితే దీనికి విరుద్ధంగా క్వీన్ కంగన రనౌత్ దబాయింపు ఇప్పుడు పరిశ్రమలో చర్చనీయాంశమైంది. ఏదో ఇలా బాలమెరుపులు వస్తుంటే, కాస్త తల వెంట్రుకలు పండితే సినిమాల్లో అవకాశాలివ్వరా? అని దబాస్తోంది కంగన. అయినా వయసు చూసి ఎవరైనా అవకాశాలిస్తారా? వయసుకు తగ్గ కథలు, స్క్రిప్టులు మలిచే సంస్కృతి మన పరిశ్రమకు ఎప్పుడు అలవాటవుతుంది? అంటూ సూటిగా ప్రశ్నించింది. ఇంకా పాత చింతకాయ పద్ధతులనే అవలంబిస్తూ ఇంకెన్నాళ్లు? అని మన ఫిలింమేకర్స్ ని నిలదీసింది. ఒకవేళ వయసు మీరిన నటీమణులకు అవకాశం కల్పించకపోతే అది మన ఇరుకు మనస్తత్వాన్ని ఎదుటివారికి అర్థమయ్యేలా చేస్తుందని కంగన ఫుల్ గా క్లాస్ తీస్కుంది. అంతేకాదు.. కంగన ఎలాంటి దాపరికాలు లేకుండా తన పండిన జుత్తును ఓపెన్ గా చూపించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపింది. ముసలాళ్లు అయిపోతున్నామని కలత చెందడం కాదు.. వారి వృద్ధిని కాంక్షించాలని కూడా సెలవిచ్చింది. సినిమా సమాజాన్ని ప్రతిబింబించాలని, మార్పును ప్రేరేపించాలనుకుంటే అది వృద్ధాప్య సమావేశాలకు మించి, అన్ని వయసుల మహిళలకు అర్ధవంతమైన పాత్రలను అందించాలి.. అంటూ క్లాస్ తీస్కుంది క్వీన్. అన్నట్టు వయసు మీరుతున్నా విద్యాబాలన్, జ్యోతిక, నయనతార, త్రిష లాంటి నటీమణులకు నటనకు ఆస్కారం ఉన్న పాత్రలలో అవకాశాలిచ్చి ప్రోత్సహిస్తున్నారు కదా మన దర్శకులు. మాధురి, దివంగత శ్రీదేవి వంటి వారి కోసం కొన్ని పాత్రల్ని మన దర్శకరచయితలు క్రియేట్ చేసారు కదా? దానిని మర్చిపోయి ఇప్పుడిలా కంగన ఎందుకు ఆవేదన చెందుతున్నట్టు?

## అది విని నాన్న భరించలేకపోయారు

కెరటం అనే బై లింగ్యువల్ ఫిల్మ్ తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రకుల్ ప్రీత్ సింగ్, వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమాతో హీరోయిన్ గా మంచి పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత పండగ చేస్కో, సరైనోడు, ధృవ, రారండోయ్ వేడుక చూద్దాం, నాన్నకు ప్రేమతో, జయ జానకి నాయక ఇలా వరుస పెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్లి టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. తెలుగులోనే కాకుండా తమిళ, కన్నడ, హిందీ భాషల్లో పలు సినిమాలు చేసిన రకుల్ తన ప్రేమికుడు జాకీ భగ్నానీని పెళ్లి చేసుకుని ప్రస్తుతం బాలీవుడ్ పైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. రీసెంట్ గా రకుల్ ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సెలబ్రిటీల పై వచ్చే రూమర్ల గురించి, వాటి ప్రభావం తమపై, తమ కుటుంబం ఎలా పడుతుందనే విషయాన్ని వెల్లడించింది. సభ్య సమాజంలో ఏదైనా సరే ఒకటి ఉంటే దాన్ని పదింతలు చేసి చెప్పడం, లేనివి కల్పించడం, పుకార్లు పుట్టించడం సహజం. సినీ ఇండస్ట్రీలో ఆ రూమర్లు ఇంకాస్త ఎక్కువ ఉంటాయి. కొంతమంది ఆ రూమర్లను లైట్ తీసుకుంటే, మరికొందరు మాత్రం వాటిపై క్లారిటీ ఇస్తూ అసలు విషయాలను బయటపెడుతూ ఉంటారు. ఇప్పుడు రకుల్ కూడా తన గురించి వచ్చిన ఓ రూమర్ పై క్లారిటీ ఇచ్చింది. రకుల్ ప్రీత్ సింగ్ కు హైదరాబాద్ లో ఓ ఇల్లుందనే సంగతి అందరికీ తెలిసిందే. హైదరాబాద్ లో రకుల్ ఉండే ఇల్లు ఆమె సంపాదించిన డబ్బుతో కొనుక్కున్నది కాదని, ఎవరో పొలిటీషియన్ ఆమెకు గిఫ్ట్ గా ఇచ్చాడనే వార్త అప్పట్లో బాగా ప్రచారమైంది. తాజాగా రకుల్ దీనిపై మాట్లాడి క్లారిటీ ఇచ్చింది. హైదరాబాద్ లోని ఇంటిని ఎవరో నాకు గిఫ్ట్ ఇచ్చారనే వార్త చూసి తన తండ్రి చాలా కోప్పడ్డారని తెలిపింది. ఆ ఇంటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ వర్క్స్ నుంచి అన్నీ స్వయంగా ఆయనే చూసుకున్నారని, అలాంటి ఇంటిని వేరెవరో గిఫ్ట్ ఇచ్చారనే వార్తలు విని ఆయన భరించలేక పోయారని, నువ్వు కష్టపడి సంపాదించిన డబ్బుతో కొన్న ఇల్లు ఎవరో గిఫ్టుగా ఇచ్చారని ఎలా అంటారని ఫైర్ అయ్యారని, దానికి తాను ఇలాంటి రూమర్లకు మనం రెస్పాండ్ అయ్యే పన్లేదని చెప్పానని, కానీ తన తండ్రి మాత్రం వాళ్లకు సమాధానం చెప్పాల్సిందేనని పట్టు బట్టారని, చివరకు ఎలాగోలా ఆయనకు నచ్చచెప్పినట్టు రకుల్ చెప్పకొచ్చింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.